వార్త నిర్భయం లో రిపోర్టర్లు
కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను
ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా
పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త
జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం..
వార్తను వార్త లాగా రాసే దమ్మున్న జర్నలిజంతో చైర్మన్ .ఎడిటర్
కాడేపాగు అశోక్ నేతృత్వంలో
సంప్రదించవల్సిన పోన్ నెం:
9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 94 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 01 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## విశ్వగురువుపై అమెరికా అంచనాకు వచ్చేసింది'- పాక్‌కు ట్రంప్ మద్దతుపై కాంగ్రెస్ విమర్శలు




- ★ఏకపక్ష ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తల ఊపింది
- ★భారత్ ఆర్థిక దౌత్యం ఫెయిలైన పర్యవసానమిది భారత్‌కు ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు
- ★కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్

## రైతులను నాశనం చేస్తున్న భారత్ , అమెరికా ఒప్పందం

- ❖వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం
- ❖15 నిమిషాల్లో ఎలా పూర్తయింది- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న




ఢిల్లి : భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్ లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.

అకస్మాత్తుగా ఎలా కుదిరింది: రాహుల్

వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

### బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడి

- ❖కాకినాడ ఘటన దురదృష్టకరమన్న ప్రధాని మోదీ
- ❖గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటన
- ❖బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కాకినాడ జిల్లాలోని మిగతా..2లో

## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది




- ★తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలు
- ★తన పనితీరు చూసి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలన్న వీహెచ్
- ★పార్టీలో పనిచేసే వారికి పదవులు దక్కుతాయని రేవంత్ రెడ్డి అన్నారన్న వీహెచ్
- ★మొదటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని వెల్లడి

హైదరాబాద్: తనకు రాజ్యసభ అవకాశం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధిష్ఠానం మీద పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు అన్నారు.

## శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ ధ్వజం**

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు... రాష్ట్ర, దేశ నిర్మాణం

- మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్న మంత్రి
- రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడి
- విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న మంత్రి




## విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు



- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం
- అంతర్జాతీయ విమాన సర్వీసులకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన
- దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో హై అలర్ట్
- విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటున్న పౌర విమానయాన శాఖ
- విమాన షెడ్యూల్ మార్పులపై ప్రయాణికులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు

అమరావతి : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ శనివారం భారీ సైనిక చర్యను ప్రారంభించిన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, అంతర్జాతీయ సర్వీసులు నడిపే అన్ని భారతీయ విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, మిగతా..2లో


## మద్యం కేసుతో భారాస రాజకీయంగా నష్టపోయింది




### కోర్టు తీర్పుతో కవితకు న్యాయం జరిగింది కేటీఆర్

హైదరాబాద్: దిల్లీ మద్యం కేసుతో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా నష్టపోయింది మాత్రం భారాస పార్టీయేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. కవితకు కోర్టులో ఈ రోజు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసుపై కోర్టు తీర్పు నేపథ్యంలో.. శుక్రవారం 'ఎక్స్'లో కేటీఆర్ స్పందించారు. "మద్యం కుంభకోణం.. అనే సాకుతో దిల్లీలో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఆ కేసు కారణంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా నష్టపోయింది మాత్రం భారాసనే. ఇదేవిధంగా మా నాయకులపై నమోదైన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే తేలిపోతుంది. మిగతా..2లో

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం




- ★మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్
- ★బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి
- ★పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు


### కాకినాడ జిల్లాలో భారీ పేలుడు, 21 మంది మృతి



- పేలుడు ధాటికి పక్కనున్న పొలాల్లోకి ఎగిరిపడిన మృతదేహాలు, శరీర భాగాలు
- పేలుడు జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు
- కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి : : కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటనను అధికారులు తెలిపారు. విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ ప్రమాదం సూర్య ఫైర్ వర్క్స్ లో జరిగిందని అధికారులు తెలిపారు. పెద్ద సంఖ్యలో బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. మంత్రులను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లాలని సీఎం సూచించారు. మిగతా..2లో

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం




- ★ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష
- ★ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం
- ★మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు
- ★యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం

మొదటి పేజి తరువాయి

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం

అమరావతి : కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్టు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయాన్ని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు... రాష్ట్ర, దేశ నిర్మాణం

హైదరాబాద్: నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదని, అది రాష్ట్ర, దేశ నిర్మాణమని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ అండ్ జనరల్ కౌన్సిల్ మీటింగ్-2025-26 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అభివృద్ధికి నిర్మాణ రంగం కీలకమని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి, బడ్జెట్ కేటాయిస్తాయి, ప్రాజెక్టులను ప్రకటిస్తాయని కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం బిల్డర్లేనని అన్నారు. బిల్డర్లు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయని, వంతెనలు దూరాన్ని తగ్గిస్తాయని అన్నారు. బిల్డర్లు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయని అన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తన వరకు కేవలం కాంట్రాక్టు కాదని, దేశ, రాష్ట్ర నిర్మాణమని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి పునాది మౌలిక వసతులేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదని, చుట్టుపక్కల జిల్లాల్లో అభివృద్ధికి మార్గాలు వేస్తుందని అన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది

తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా, వాటి కోసం పలువురు రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ కూడా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో తన పనితీరును చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వికారాబాద్‌లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు వరకు పార్టీ కోసం పనిచేస్తూనే ఉన్నానని, అందుకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. పార్టీ కోసం తన పోరాట సామర్థ్యాలను చూసి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అందరికంటే ఎక్కువగా తనమీద కేసులు నమోదయ్యాయని అన్నారు. అయినప్పటికీ తాను భయపడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిపాయిగా, గాంధీ కుటుంబానికి విధేయుడిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు రాజ్యసభ అవకాశంపై పలువురు కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. తనకు ఫోన్లు చేసే వారికి ఒక విషయం చెప్పదలుచుకున్నానని, మన పని మనం చేసుకుంటూ వెళదామని అన్నారు. మిగిలినది అధిష్ఠానానికి వదిలివేద్దామని వ్యాఖ్యానించారు. జీవితంలో ఎవరికీ అన్యాయం చేయని తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు రెండుసార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండా మోస్తూనే ఉన్నానని తెలిపారు. తనకు అవకాశం ఇవ్వాలని మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలిపారు. అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీకి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని అన్నారు. ఈసారి ఈ బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు జాతీయ రాజకీయాల్లో చాలా పరిచయాలు ఉన్నాయని తెలిపారు. తాను ఢిల్లీలో ఉంటే మిగతా పార్టీలు, రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

## విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు

ఆయా దేశాల ఎయిర్ స్పేస్ అడ్వైజరీలు, నోటీస్ టు ఎయిర్‌మెన్ హెచ్చరికలను నిరంతరం గమనించాలని సూచించింది. మిడిల్ ఈస్ట్ గగనతలంలో ఆంక్షలు అమల్లోకి రావడంతో, అవసరమైన చోట విమానాలను దారి మళ్లించాలని (రీ-రూటింగ్), గ్లోబల్ సేఫ్టీ ప్రోటోకాల్స్ పాటించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , డీజీసీఏ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అలర్ట్ చేశారు. విమానాల దారి మళ్లింపు, అత్యవసర ల్యాండింగ్‌లు జరిగితే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఇమ్మిగ్రేషన్, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం విదేశాంగ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.మరోవైపు, విమాన రాకపోకల్లో జాప్యం లేదా మార్పులు ఉంటే వెంటనే ప్రయాణికులకు తెలియజేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. ప్రయాణికులు కూడా తమ ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్స్‌తో సంప్రదించి, తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

## మద్యం కేసుతో భారాస రాజకీయంగా నష్టపోయింది




కాంగ్రెస్, భాజపాలు చేసే బాధ్యతారహితమైన ఆరోపణలను మనం చూశాం. సత్యం గెలిచే వరకూ... ఈ అసత్యాలే ప్రచారంలో ఉన్నాయి. అసత్య, కుట్రపూరిత కేసులను, ఆరోపణలను వివిధ మాధ్యమాల ద్వారా మరింత పెద్దవి చేసి.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, మా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తూ సాక్ష్యాల కంటే ఆరోపణలకే ప్రాధాన్యమిస్తూ.. న్యాయ ప్రక్రియ కంటే మీడియా కథనాలే మిన్న అనే ధోరణి ఈ నవభారతంలో అలవాటుగా మారిపోయింది. కానీ, చివరికి న్యాయమే గెలుస్తుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసులో కడిగిన ముత్యంలా తీర్పు ఉంటుందని భారాస అధినేత కేసీఆర్ ఆనాడే చెప్పారని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు.. కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని తెలిపారు.

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు - ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఉపముఖ్యమంత్రి : కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలోని బాణసంచా పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంలో పలువురు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారన్నారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు పవన్ ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షణ చేపట్టి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాలని దిశానిర్దేశం చేయలని పవన్ సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి నుండి హుటాహుటిన కాకినాడ వేట్లపాలెం బయల్దేరి వెళ్లారు. మృతుల కుటుంబాలకు లోకేశ్ భరోసా : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం అన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో పేలుడు ఘటనలో కార్మికులు మృతి పట్ల హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి హుటాహుటిన వేట్లపాలెంలో పేలుడు ఘటన స్థలానికి హోం మంత్రి బయలుదేరారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి వివరాలను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. ఘటనపై మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి : కాకినాడ జిల్లా వెట్లపాలెంలో బాణా సంచా పేలుడు ఘటనపై మంత్రులు అచ్చెన్నాయుడు, సుభాష్, సత్యకుమార్, నారాయణలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, డీఎంఈ, డీఎంహెచ్ఓ లకు సత్య కుమార్ ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటన స్థలానికి వెంటనే పంపాలని తెలిపారు. అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే సహాయక చర్యలు వేగవంతం చేయాలని, అగ్నిమాపక సిబ్బంది , రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయాన్ని వెంటనే అందిస్తామని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

మొదటి పేజి తరువాయి

అమరావతి : చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులను (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి



స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులను నాశనం చేస్తున్న భారత్ , అమెరికా ఒప్పందం

మొదటి పేజి తరువాయి

ఆరోపించారు రాహుల్ గాంధీ. "పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?" అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.

### ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!

మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్-అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.

### ఆధారపడేలా చేయదా

డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్ ఎక్స్ లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు. అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే



సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

## విశ్వగురువుపై అమెరికా అంచనాకు వచ్చేసింది'- పాక్‌కు ట్రంప్ మద్దతుపై కాంగ్రెస్ విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అఫ్గానిస్థాన్‌తో యుద్ధం చేస్తున్న పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తి మద్దతును ప్రకటించడం అనేది ప్రధాని మోదీ కౌగిలింతల దౌత్యానికి (హగ్లోమసీ) భారీ ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై అమెరికా పూర్తి అంచనాకు వచ్చిందంటూ పరోక్షంగా ప్రధాని మోదీపై విమర్శలు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇంఛార్జి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. ఒక వ్యక్తి (పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్) చేసిన వ్యాఖ్యల వల్లే 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిందని, ఇప్పుడు మళ్లీ అదే వ్యక్తిని ఆకాశానికి ఎత్తుతూ ప్రెసిడెంట్ ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమని ఆయన తెలిపారు. పాక్‌కు ఈవిధంగా అమెరికా మద్దతు లభిస్తుండటం అనేది, భారత సర్కారు హగ్లోమసీ విఫలమైందని నిరూపిస్తోందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.

### డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు

"భారతదేశ వ్యూహాత్మక దౌత్యానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు. ఆయన పదేపదే పాకిస్థాన్‌కు మద్దతును ప్రకటిస్తున్నారు. పాక్‌కు వంతపాడుతూ వ్యాఖ్యలను చేస్తున్నారు. భారత్, పాకిస్థాన్‌లను ఒకేగాటన కట్టి మాట్లాడేందుకు ట్రంప్ యత్నిస్తున్నారు. భారత ప్రధాని మోదీ తన పరిచయాలు, ప్రభావంతో అవార్డులను పొందొచ్చు కానీ, వాస్తవమేంటో అందరికీ తెలిసిపోయింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై ప్రపంచం అసలు అంచనాకు వచ్చేసింది. ప్రత్యేకించి అమెరికా, ఈవిషయంలో ఫుల్ క్లారిటీకి వచ్చింది" అని జైరాం రమేశ్ కామెంట్స్ చేశారు.

### ఏకపక్ష ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తల ఊపింది

"అమెరికాతో భారత ప్రభుత్వం ఆర్థిక దౌత్యం కూడా తీవ్రంగా విఫలమైంది. అందుకే ఏకపక్షంగా అమెరికా డిసైడ్ చేసిన వాణిజ్య ఒప్పందానికి మోదీ సర్కారు తల ఊపాల్సి వచ్చింది. ఇందులో అమెరికాకు భారత్ పెద్దపెద్ద హామీలను ఇచ్చింది. ప్రత్యేకించి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటామని మోదీ సర్కారు మాట ఇచ్చింది. ఇక ఇదే సమయంలో భారత్ నుంచి వస్తు,సేవలను దిగుమతి చేసుకునే విషయంలో అమెరికా అరకొర హామీలనే ఇచ్చింది. ఈ ట్రేడ్ డీల్ ఖరారైన మరుసటి రోజే, భారత్ నుంచి అమెరికాకు వెళ్లిన సోలార్ మాడ్యూల్స్‌పై అమెరికా ఏకంగా 125.87 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది" అని జైరాం రమేశ్ ఆరోపించారు.

### పాక్‌పై ట్రంప్ తాజా ప్రశంసలివీ

గురువారం (ఫిబ్రవరి 26) రాత్రి నుంచి పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య జరుగుతున్న భీకర సైనిక ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు మీరు ప్రయత్నిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పకుండా ఈ యుద్ధాన్ని ఆపేందుకు ట్రై చేస్తానన్నారు. కానీ తాను పాకిస్థాన్ పక్షాన నిలుస్తానని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు గొప్ప ప్రధానమంత్రి, గొప్ప ఆర్మీ చీఫ్ ఉన్నారని ట్రంప్ కొనియాడారు. వాళ్లిద్దరినీ తాను నిజంగా గౌరవిస్తానని తేల్చి చెప్పారు. పాక్‌లో షెహబాజ్ షరీఫ్, ఆసిమ్ మునీర్ చాలా బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు.

### పాకిస్థాన్ v/s అఫ్గానిస్థాన్ వార్

ఫిబ్రవరి 22న అఫ్గానిస్థాన్‌లోని నాన్ గర్హర్, పక్‌టీకా ప్రావిన్స్‌లపై పాక్ వైమానిక దాడులు చేసింది. దీంతో ప్రతీకారం తీర్చుకుంటామని అప్పట్లో అఫ్గానిస్థాన్ సైన్యం ప్రకటించింది. చెప్పినట్టుగానే, ఫిబ్రవరి 26న (గురువారం) రాత్రి తాలిబన్ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. 19 పాక్ ఆర్మీ పోస్టులను దహనం చేసి, 55 మంది పాక్ సైనికులను హతమార్చామని తాలిబన్లు ప్రకటించారు. ఈ ఎటాక్‌కు తక్షణ స్పందనగా గురువారం అర్ధరాత్రి అఫ్గానిస్థాన్‌లోని కాబూల్, కాందహార్, పక్టియాలలోని తాలిబన్ సైనిక స్థావరాలపై బాంబు దాడులు చేసింది. ఈ దాడుల్లో 133 మంది తాలిబన్లు హతం కాగా, 200 మందికి గాయాలయ్యాయని పాక్ వెల్లడించింది.

## ఇరాన్ పై దాడులు- పశ్చిమాసియా గగనతలం మూసివేత- అన్ని విమాన సర్వీసులు రద్దు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా రణరంగాన్ని తలపిస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసేశాయి. ఫలితంగా మిడిల్ ఈస్ట్ గుండా వెళ్లే అన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.

భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం

ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. "ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం" అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం గాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కూడా వెల్లడించింది.

విదేశీ సర్వీసులు

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది.డచ్ విమానయాన సంస్థ కేఎల్ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

## బోధన్ ఆర్టీసీ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం కాపాడిన తోటి ఉద్యోగులు



బోధన్ ఫిబ్రవరి 28 వార్త నిర్భయం :ఆర్టీసీ డిపోలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పని వేళలు (షిఫ్టులు) పెంచుతున్నారనే నిర్ణయంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఒక ఆర్టీసీ ఉద్యోగి డిపోలోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అయితే, అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు వెంటనే స్పందించి అప్రమత్తం కావడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బోధన్ డిపో మేనేజర్ సదరు ఉద్యోగికి నచ్చజెప్పి, వివరణ తీసుకున్న అనంతరం అతడిని క్షేమంగా ఇంటికి పంపించివేశారు. ఈ ఘటన స్థానిక ఆర్టీసీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేపట్టాలనీ వినతి

### దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

### న్యాయవాదుల వివిధ బార్ అసోసియేషన్ అధ్యక్షులు



దేవరకద్ర ఫిబ్రవరి 28 వార్త నిర్భయం : – న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్ లో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణలోని వివిధ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వచ్చే అసె ంబ్లీ సమావేశాలలో బిల్లు పెడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అడ్వకేట్ల అందరి తరపున దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘూన్న అభయస్తం ద్వారా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం






ఏదుల ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం )

ఏదుల మండలం చిర్కపల్లి గ్రామం పోతులపల్లి కేశవులు ం/శీ రాములు 35 సంవత్సరాలు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ పొడల రవి.ఏదుల మండలం కాంగ్రెస్ నాయకులు పట్నంసుఖేందర్ రెడ్డి తెలియజేశారు ఆయనఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డిఅభయస్తం ద్వారా చనిపోయినపోతులపల్లి కేశవులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందికార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ దొడ్ల కాసిమ్ వార్డ్ మెంబర్ యాదగిరి రెడ్జ్ రవీందర్ రెడ్డి నరేందర్ రెడ్డి గడ్డమీద రాములు బంకల శేషయ్య దొడ్ల వెంకటస్వామి గడ్డిగోపుల బాలయ్య రామకృష్ణ బంకల నాగశేషయ్య జెట్టి కేశవులు శివయ్య గడ్డి గోపుల రాజేష్ బంకల కాశీం ఎలుక మల్లయ్య గడ్డి గోపుల శివ పాల్గొన్నారు

## ఓం శ్రీ సద్గురు వే నమం శ్రీధర శివరామ దీక్షిత ఆచల గురు సంప్రదాయం



ఏదుల మార్చి 01 (వార్త నిర్భయం )

తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా చందుపట్ల ఆశ్రమంపీఠాధిపతులు: శ్రీశ్రీశ్రీ పరమానంద శంకర్ నారాయణ స్వాములవారు వారి ఆధ్వర్యంలో పౌర్ణమి కార్యక్రమం తేదీ2.3.2026 సోమవారం రోజు చందుపట్ల ఆశ్రమంలో నిర్వహించబడును. కావున గురు పుత్రులు అందరూ సకాలంలో విచ్చేసి అఖండ గురుపూజ కార్యక్రమంలో పాల్గొని గురు తీర్థ ప్రసాదములు స్వీకరించి గురు కృపకు పాత్రులు కావాల్సిందిగా తెలియజేస్తున్నాము. ఇట్లు: చందుపట్ల గ్రామ అచల ఆశ్రమ నిర్వహణ కమిటీ

## ఉద్యమకారులకు పెన్షన్లు ఇండ్ల స్థలాల హైకోర్టు నిర్ణయాన్నికి హర్ష


### తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ హాఫీజ్ ఉర్ రెహమాన్



జడ్చర్ల ఫిబ్రవరి 28 వార్త నిర్భయం

మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమంలో పోరాటం చేసినందుకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇతర హామీలను నెరవేర్చాలని హైకోర్టు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుడు మహ్మద్ హఫీజ్ రెహమాన్ ఒక ప్రకటన లో తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం కింద రాబోయే ఎనిమిది వారాల్లో హైకోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తూ ఉద్యమకారులకు రావాల్సిన ఇంట్ల స్థలాలు పెన్షన్లు ఇతర స్కీం లను అమలు చేయాలని మహమ్మద్ హఫీజ్ ఉర్ రెహమాన్ కోరారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో దాదాపు 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి సారథ్యంలో సాధించినట్లు పేర్కొన్నారు, తెలంగాణ ఉద్యమానికి ఆనాడు తొలి రాజీనామాతో ఊపిరి పోసిన నాయకుడు మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అని పేర్కొన్నారు, అదేవిధంగా వందలమంది ప్రాణ త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రమని తెలిపారు, నీళ్లు నిధులు నియామకాల పునాదిపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ హాఫీజ్ ఉర్ రెహమాన్ అన్నారు,

## బోధన్ సబ్ కలెక్టర్ గారికి అఖిలభారత ఐక్య రైతు సంఘం తరపున వినతి పత్రం ఇచ్చిన అఖిలభారత ఐక్య రైతు సంఘం






బోధన్ ఫిబ్రవరి 28 వార్త నిర్భయం :

అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ పుట్టిన నడిపి నాగన్న మాట్లాడుతూ బోధన్ డివిజన్ పరిధిలో రైతులకు యూరియా కొరత ఏర్పడింది సొసైటీల ముందు రైతులు ఆందోళన చేస్తున్నారు వరి పంట పొట్ట దశలో ఉన్నందున యూరియా అవసరమన్నది తక్షణము రైతులందరికీ యూరియా కొరతను తీర్చాలని కోరుతున్నాం మన డివిజన్ పరిధిలో రైతులు అనేకమంది చనిగే పంట సాగు చేసినారు పంటలు చేతికి వచ్చినాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వము చనిగే కొనుగోలు కేంద్రాలను వెంటనే వేర్పాటు చేయాలని కోరుతున్నాం చేనిగి పంటకు క్వింటల్కు మద్దతు ధర ఎనిమిది వేల రూపాయలు పెంచి ఇవ్వాలి మొన్న అకాల వర్షాలకు మొక్కజొన్న పంట నేలకు ఒరగటం జరిగింది దీన్ని సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరివారము అందించాలన్నది వర్షాకాలంలో మంజీరా నది పరిసర ప్రాంతం గోదావరి పరిసర ప్రాంతాల్లో వర్షాకాలంలో ఈ నది ప్రభావంతో వరి పంటలు సోయా పత్తి లాంటి పంటలు వందలు ఎకరాలు నీటమడిగి రైతులకు నష్టం జరిగింది రాష్ట్ర ప్రభుత్వము హడావుడిగా సర్వే చేసి రైతులకు యాసంగి వచ్చిన గాని ఇప్పటికీ రైతులకు ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం పెట్టుబడి పెట్టిన పెట్టుబడి రాకపోవడం రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు తక్షణము ఆ డబ్బులు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నా మున్సిపాలిటీ ఎన్నికల తరువాత రైతు భరోసా విడుదల చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ నెల రోజులు గడుస్తున్న రైతు భరోసా డబ్బులు విడుదల చేయకపోవడం రైతులను చిన్నచూపు చూడటం ఒకపక్క ప్రకృతి రైతుల పంటలపై కన్నీరుల చేయడం ములుగే నక్కపై తాటికాయ పడ్డట్లు రైతుల పరిస్థితి గణనీయంగా బిడ్డ మారింది ఎన్నికల్లో ఇచ్చినహామీలో భాగంగా వృద్ధులకు బీడీ కార్మికులకు నాలుగువేల పింఛన ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలోడివిజన్ నాయకులు సుల్తాన్ సాయిలు కాశ రవి పసుల గోపాల్, సిద్ధ పోశెట్టి మిద్దె పెద్దలు సుదర్శన్ హనుమాన్లు గంగారం పెద్ద గంగారం చింతల పోశెట్టి మన్నే పోశెట్టి తో పాటు పాల్గొన్నారు

## 61 రోజులు గడుస్తున్న ఈ ప్రభుత్వం ఎమ్మెల్యేకి చీమకుట్టినట్టుగా కూడా లేదు

### అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న జంట గ్రామాలు







ఏదుల ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం ) రేవల్లి మరియు ఏదుల మండలాలపరిధిలో ఉన్న ఆరు గ్రామాలు అంటే చెన్నారం గొల్లపల్లి చిర్కపల్లి తలుపునూరు రేవల్లి ఏదుల గ్రామాల భూములు రిజర్వాయర్లు లో ముప్పుకు గురి అవుతున్నాయో ఆ భూములకుచెందిన రైతులు మరియు గొల్లపల్లి చిర్కపల్లి మరియు తలపునూరు తాండ ఏవైతే ఊర్లు పోతున్న ప్రజలు నాయకులు యువకులు మేధావి వర్గాలు కలిసి తిరుగుబాటు చేసి మన భూములను మన ఊర్లను మన సంపదను కాపాడే కవచంగా ప్రాణాలు కూడా సైతం లెక్కచేయకుండా పోరాటం చేయాలి రిజర్వాయర్ వస్తే మన ఊర్లో పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంటుంది ముఖ్యంగా రెండు గ్రామాల యువత ముందుకు వచ్చి ధైర్యంగా కూర్చుండి మన ఊర్లు మన పొలాలు మనమే కాపాడుకోవాలి రైతులు యువతమేధావులు అందరు ఐక్యమతంగా కొట్లాడితే మన ఊర్లు మన పొలాలు మనకు దక్కుతాయి ప్లీజ్ దయచేసి అందరూ టెంటు దగ్గరికి రాగలరని జై జవాన్ జై కిసాన్

## రూ 50లక్షల నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ.

### మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్.



కాప్రా ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం)

కాప్రా డివిజన్లోని గాంధీనగర్లో రూ50 లక్షల వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీ స్వర్ణ రాజ్ శివమణి .కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాప్రా డివిజన్ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి విశిష్ట సేవలు అందించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో కాప్రా డివిజన్ అభివృద్ధి బాట పట్టిందని తెలుపుటకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే సూచికలని ఈ సందర్భంగా విఠల్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొబ్బనూరి నాగ శేషు మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు లోక్సత్తా రాష్ట్ర నాయకులు శ్రీ బి శివరామకృష్ణ , సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి,జి సత్యనారాయణ,తన్నీరు శ్రీహరి,రిజ్వాన్ ఖాన్,సత్తిరెడ్డి,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్, మనోజ్ కుమార్, దయాకర్, విజయ్, కన్నా తదితరులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎన్ మహేష్, బి మోహన్ మరియు గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ల అధ్యక్షులు మరియు ప్రతినిధులు ఎన్ మహేష్, జి సత్యనారాయణ, ఎన్ దశరథ్, జి బాలయ్య, జి సత్తయ్య, ఎన్ పద్మారావు, జి నరసింహ, బి నరసింగరావు, రామకృష్ణ, జి సుధాకర్, ఎన్ యాదయ్య, జి రాజు, యం ప్రసాద్, జి కృష్ణ, బి సాయి కృష్ణ, జి సత్యనారాయణ, బి రాకేష్, ఎన్ బాలకృష్ణ, గిరి, జి కార్తీక్, డి లక్ష్మీనారాయణ, అనిల్, ఎన్ మహేష్, అరుణ్ పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




దేవరకద్ర ఫిబ్రవరి 28 వార్త నిర్భయం : –

దేవరకద్ర మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఈనెల 26, 27, తేదీలలో వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన, క్విజ్ పోటీలకు ఘనంగా నిర్వహించారు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం. బహుమతులను ప్రధానం చేశారు. దీనిలో భాగంగా వ్యాసరచన పోటీలలో నేహా, త బస్సుమ్, సనా, ఉపన్యాస పోటీలలో నేహా, అస్మ, చిత్రలేఖన పోటీలలో మోహరిన్, సుల్తానా, అమీషా, సిద్దిక, క్విజ్ పోటీలో అస్మా టీం, మొహరీ ం టీం, అద్భుతంగా ఆడి తమ ప్రతిభను కనబరిచారు. ప్రధానోపాధ్యాయులుగా ఎండి సలాం ఖాన్ బాధ్యత వహించి సివి రామన్ గురించి అద్భుతంగా విద్యార్థులకు వివరించారు.

అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు విద్యార్థులు ప్రయోగాలు తాము స్వయంగా తయారు చేసుకుని పాఠశాలలో ప్రదర్శించారు. పాఠశాలలోనీ ఉపాధ్యాయులు సయ్యర్ ఫాతిమా, నఫీస్ ఉన్నిసా, అంబరిన్, దివ్యభారతి, అత్తర్, ఇక్బాల్, మహమ్మని, హస్నానాజ్, రీనాజీనత్ లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రయో గాలు తాము స్వయంగా తయారుచేసుకొని ప్రదర్శించారు. ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాల మేధావులే రేపటి శాస్త్రవేత్తలని ఆయన కొనియాడారు. లో కాస్ట్ లో కాస్ట్ వస్తువు లతో గొప్ప గొప్ప ప్రయోగాలు చేశారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా ప్రధానం చేశారు.

## ఎఫ్ ఎ ఐయంఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్



దేవరకద్ర ఫిబ్రవరి 28 వార్త నిర్భయం : – ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఎఐయంఎ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్ నియమితులయ్యారు. మహబూబ్ నగర్ లోని షాషాబ్ గుట్ట వీధికి చెందిన డాక్టర్ అశ్వినినవదీప్ హనుమకొండలోని యంజి యం ఆసుపత్రిలో హౌస్ సర్జన్గా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధిగా, మెడి సర్కిల్ వ్యవస్థాపకుడిగా వైద్య విద్యార్థుల సమస్యల సాధనకు, జూనియర్ వైద్యుల డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతుగా చురుకైన పాత్రను పోషిస్తున్న డాక్టర్ అశ్విని నవదీప్ సేవలను గుర్తించిన ఎఫ్ ఎఐయంఎ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశ్విని నవదీప్ కు జాతీయ కార్యవర్గం లో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ కేఎంసీ నుంచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.జాతీయ కార్యవర్గ సభ్యులుగా తన నియామకానికి సహకరించిన ఫైమా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్, జాతీయ ప్రతినిధులైన మనీష్, రోహన్, సందీప్ దాగర్, సాజల్, జైదీప్ కు డాక్టర్ నవదీప్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల తరపున సమర్థంగా ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. ఇదిలా ఉండగా పాలమూరు కు చెందిన యువ వైద్యులు డాక్టర్ అశ్విని నవదీప్ ఎఫ్ ఎఐయంఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడంపై పలువురు ప్రముఖులు, సహచర వైద్యవిద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

## సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి.

### చిలకానగర్ డివిజన్ అక్షర స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,



మల్కాజ్గిరి ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం)

శనివారం జరిగిన అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజు గారు, సల్ల ప్రభాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి, రాంరెడ్డి గారు,శ్రీనివాస్ రెడ్డి గారు,మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు

వార్త నిర్భయం
ఆదివారం, ఫిబ్రవరి 29,2026

## ఎం పి డి ఓ సుధాకర్ రెడ్డి రిటైర్మెంట్ ఘన సన్మానం.



చిన్న చిన్న కుంట ఫిబ్రవరి 28 ( వార్త నిర్భయం); చిన్నచింతకుంట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి రిటైర్ మెంట్ కార్యక్రమం లో మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు శాలువ వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం డి, మహమూద్ ఎం డి, జహంగీర్ ,వార్డ్ మెంబర్లు ఎస్.శేఖర్, ఎండి గౌస్,బాలకృష్ణ, జి.పిలోగు తో పట్టు తదితరులు సన్మానించారు.

## బోధన్ ఆర్టీసీ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం.

### కాపాడిన తోటి ఉద్యోగులు.



బోధన్ ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం) ఆర్టీసీ డిపోలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పని వేళలు (షిఫ్టులు) పెంచుతున్నారనే నిర్ణయంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఒక ఆర్టీసీ ఉద్యోగి డిపోలోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అయితే, అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు వెంటనే స్పందించి అప్రమత్తం కావడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బోధన్ డిపో మేనేజర్ సదరు ఉద్యోగికి నచ్చజెప్పి, వివరణ తీసుకున్న అనంతరం అతడిని క్షేమంగా ఇంటికి పంపించివేశారు. ఈ ఘటన స్థానిక ఆర్టీసీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### మానవ జీవితాన్ని సులభతరం చేసే అద్భుత సాధనమే సైన్స్.

### శ్రీ వాణి హైస్కూల్ లో విజయవంతమైన సైన్స్ దినోత్సవం వేడుకలు.

**పాఠశాల అడ్వైజర్ టీ.జే.విశ్వేశ్వర్.**

**శ్రీ వాణి స్కూల్ ప్రిన్సిపాల్**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న జ్ఞాపకార్థం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు,ప్రాజెక్టులు మరియు ప్రదర్శనలు (జు×ష్ట్రఱఎఓఱశీఅం) విద్యార్థులను తల్లిదండ్రులను,ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంచడం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వర్కింగ్ మోడల్స్లైన్స్ పరికరాలను ప్రదర్శించారు.చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టీ.జే.విశ్వేశ్వర్ మరియు ప్రిన్సిపాల్ గంగాధర్ మరియు లతా మేడం, విపి అభిలాష, సైన్సు ఉపాధ్యాయులు రాదామని, సంధ్య, గంగాధర్,సుభాశీష్,వెంకటేష్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు చైతన్య,రుచి,తెలుగు తిరుమలేష్ , నసీమ్ , సతీష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్వైజర్,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత,రామన్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పదవి విరమణ లో చైర్మన్ జి, గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వై, నరేందర్ రెడ్డి.



చిన్న చిన్న కుంట ఫిబ్రవరి 28 ( వార్త నిర్భయం); చిన్నచింతకుంట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి వివిధ పనులపై వచ్చిన చిన్న పెద్ద తేడా లేకుండా ఆత్మీయతతో మాట్లాడి వారి యొక్క పనులను ఇబ్బంది పరచకుండా చేసేవారని అన్నారు. మండలానికి ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా మండలానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడి కూయక ముందే ఏరులై పారుతున్న లిక్కర్.

**పాలకమండలి తీర్మానం అతిక్రమించడం చట్టానికి విరుద్ధం.**

**ఒక కుటుంబం నాశనానికి మద్యం ప్రధాన కారణం..**

**షాపుల యజమానులు గ్రామ అభివృద్ధి కోసం ఆలోచించాలి..**

**నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి.**

రంగారెడ్డి ఫిబ్రవరి 28 (వార్తా నిర్భయం)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో మద్యం ఏరులై పారడం పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ నాల పురం రాధిక అశోక్ రెడ్డి. నూతనంగా ఏర్పడ్డ పాలకమండలి నాయకుల సమావేశంలో గ్రామ అభివృద్ధి కోసం ఆలోచించి మద్యం వలన గతంలో జరిగిన పరిణామాలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం ఏ కుటుంబానికి నష్టం వాటిల్లకుండా బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిషేధించాలని గ్రామపంచాయతీ తీర్మానించడం జరిగిందని తీర్మానంలో మద్యం అమ్మకాలు నిషేధించాలన్న విషయాన్ని స్పష్టంగా వివరించామని వివరణ ఇచ్చిన మూడు నాలుగు రోజులు మౌనంగా ఉండి మళ్లీ అదే తరహాలో కొందరు కోడి కూయకముందే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేయడం గ్రామపంచాయతీ తీర్మానానికి, అదేవిధంగా చట్టానికి విరుద్ధంగా భావిస్తామని నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి అన్నారు.

**ఇది కేవలం మన గ్రామ అభివృద్ధి కోసం మాత్రమే...!**

**మద్యం వద్దు మార్పే మనకు ముందు...**

గ్రామ అభివృద్ధి కోసం మాత్రమే మద్యాన్ని సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించడం జరిగిందని, ఎవరు తమకు శత్రువులు కారు! అందరూ తమవారిని అయినా కూడా ప్రాణాలు పోతుంటే చూస్తూ మౌనంగా ఊరుకోవడం ఏమాత్రం సమంజసం కాదని చాలా కుటుంబాలు రోడ్డున పడి చిన్నాభిన్నమవుతున్నాయనీ మద్యం సంపూర్ణ నిషేధించాలని ప్రజల సంక్షేమం కోసం పాలకమండలి నాయకులము అందరం తీర్మానాన్ని ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ వారికి కూడా విషయాన్ని క్షుణ్ణంగా దరఖాస్తు ద్వారా, తెలపడం జరిగిందని అయినా కూడా నిమ్మకు నీరందనట్టు మాకెందుకులే! అనే ధోరణిలో కొందరు షాపుల యజమానులు పట్టించుకోనట్టు వదిలేస్తున్నారని ఇలాంటి పరిణామాలు అందరి గడపలోకి కూడా చేరే అవకాశం లేకపోయిందని అన్నారు. మనం బాగుంటే సరిపోతుందా! పక్కన వారు కూడా బాగుండాలి అనేది మా నినాదం.... నువ్వు మద్యం సేవించకపోవచ్చు నీ



పక్క వారు, పక్కింటి కుటుంబ సభ్యుడు మద్యం సేవించి వచ్చిన డబ్బును వృధా చేస్తూ కుటుంబంలో వివాదాలు తగాదాలు చేసుకుంటూ ప్రాణాల మీదకు దాడులు తెచ్చుకుంటే మనకు ఆనందమా ఆవేదమా!! ఒక్కసారి ఆలోచించి మార్పుకు నాంది పలకండి మంచికి సహకరించండి అని ఎన్నిసార్లు తెలిపిన పరిస్థితి అదుపుతప్పుతుంది అని సర్పంచ్ రాధికా అశోక్ రెడ్డి పేర్కొన్నారు.

# దళిత బహుజనుల కేసుల్లో కులమే ప్రధానమా న్యాయం ప్రధానం కాదా

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28( వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి బాధితుల పక్షమా.నిందితుల పక్షమా స్పష్టం చేయాలి. కుమ్మెర సంఘటనపై సీఎం మరియు హోంమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి. నిందితులను అరెస్ట్ చేసే వరకూ దశలవారి ఉద్యమాలు – కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్య కార్యాచరణ కమిటీ (ఐకాస).ఇ రోజు కుమ్మెర బాధితుల న్యాయ పోరాట ఐక్యకార్యాచరణ కమిటీ (ఐకాస)ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఐకాస కన్వీనర్ బోనాసి రాంచందర్ అడ్వకేట్, కో–కన్వీనర్లు పర్వతాలు, కోళ్ళ శివ, ఆర్.శ్రీను, ఎదిరేపల్లి కాశన్న, శివశంకర్ యాదవ్, అంతటి కాశన్న, నిజాం, పొదిల రామయ్య, నాగపూరి మధు, నవీన్, అశోక్, కళ్యాణ్, పృథ్వీరాజు, వెంకటయ్య, రామకృష్ణ, తారాసింగ్ తదితరులు మాట్లాడారు. ఇ రౌండ్ టేబుల్ మీటింగ్ లో వక్తలు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నేతల నిన్నటి కుమ్మెర గ్రామ పర్యటన నిజాలను సమాధి చేసే విధంగా ఉందని విమర్శించారు. తక్షణమే కుమ్మెర గ్రామ సమస్యపై రాష్ట్ర సీఎం మరియు హోంమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని బాధితులకు బాసటగా నిలిచి, నిందితులను అరెస్ట్ చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ మొదట బాధితులను కలవాలని అన్నారు. ఆ తర్వాత సంఘటన స్థలాన్ని, ఆ తదుపరి సంబంధిత అధికారులను, చివరగా మళ్ళీ బాధితులను కలవాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిజ నిర్ధారణ బృందం, కుమ్మెర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటి ముందర మీటింగ్ నిర్వహించి, బాధితులకు ఏం సందేశం ఇస్తుందని గర్జించారు. రిజర్వేషన్ స్థానాల్లో గెలిచిన ఎంపీ, ఎమ్మెల్యేలు దళిత బహుజనులకు అండగా ఉంటారని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. అంబేద్కర్ కలలు కంటే, దానికి విరుద్ధంగా రాష్ట్రములోని దళిత, బహుజన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారని మాట్లా డారు. బాధితులకు న్యాయం చేయమని అడుగుతుంటే, బాధితురాలి వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఏంటని మండిపడ్డారు. బాధితురాలు ఒకవేళ పిచ్చకుంట్ల కులానికే చెందింది ఐతే కొట్టవచ్చా అనీ దుయ్యబట్టారు. బాధితురాలికి ఎన్ని పెళ్లిళ్లు అయ్యాయి, ఎంతమంది పిల్లలు ఉన్నారు అనేది నిందితుల అరెస్ట్ విషయాన్నీ పక్కదారి పట్టించడానికే అనీ ఆరోపించారు. బాధితురాలికి ఎన్ని పెళ్లిళ్లు ఐనా, ఎంతమంది పిల్లలు ఉన్న, ఏ కులం ఐనా గుడిలో గొడవ జరిగింది వాస్తవం. మహిళలను కించపరిచింది వాస్తవం. ఆ కేసులో నిందితులుగా ఉన్న వాళ్ళను ఎప్పుడు అరెస్ట్ చేస్తారని నిలదీశారు. ఎక్కడో ఉన్న సంఘాయిపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అనీ పిలిచి కుమ్మెర గ్రామంలో నిర్వహించిన మీటింగ్ లో మాట్లాడించారని, ఇంత శ్రద్ధ నిందితుల అరెస్ట్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించ్చారు. నిన్నటి కుమ్మెర మీటింగ్ ద్వారా కాంగ్రెస్ పార్టీయే పూర్తిగా నిందితులకు మద్దత్తు పలుకుతున్నట్లు అనిపించిందని ఆరోపించారు. కుమ్మెర సంఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ తన మొండివైఖరి విడనాడి, నిందితుల అరెస్ట్ కు పూర్తిగా పోలీస్



అధికారులకు స్వేచ్ఛనిచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. లేని పక్షంలో నాగర్ కర్నూల్ కేంద్రంగా బాధితులకు న్యాయం కోసం రిలే దీక్షలు, శాంతి ర్యాలీ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి, చివరగా న్యాయం కోసం బహిరంగ సభ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజా సంఘాల పోరాటంలో మాజీ ఎమ్మెల్యే పాత్ర లేదని, అనవసరంగా సమస్యను పక్కదారి పట్టించి బాధితులకు న్యాయం చేయకుండా కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఐకాస తరపున పోరాటలు ఉంటాయని అన్నారు. ఇ కార్యక్రమంలో ఐకాస నాయకులు భాస్కర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలోని ఆర్టీసీ కాలనీ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం.

**కాంటిలివర్ స్పమ్ పోల్ పద్ధతిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**

**విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.**

మల్కాజ్గిరి ఫిబ్రవరి 28 (వార్త నిర్భయం)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ, శ్రీ సాయిరామ ఆర్.టి.సి కాలనీలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కాలనీవాసులు మరియు నాయకుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తక్కువ ఎత్తులో (ాశీష ్వఅస్త్రష్ట్ర) ఉండటం వల్ల ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో, ఇప్పుడు అత్యాధునిక "కాంటిలివర్ స్పమ్ పోల్" (ఝుత్అశ్రీవజవతీ ాజూబఅ ాశీశ్రీవ) పద్ధతిలో ఎత్తులో కొత్త సెటప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే దీనివల్ల విద్యుత్ సరఫరా 3–ఫేస్ (3–ాష్ఞుంవ) కు కన్వర్ట్ చేసారని , కాలనీలో లో–వోల్టేజ్ సమస్యలు ఇకపై ఉండవని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా,3ఫేస్ లైన్ మరియు కాలనీ లోని వినాయకుడి మండపం వద్ద ఉన్న విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్ల వల్ల తరచూ అంతరాయం కలుగుతోందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన తుంగతుర్తి రవి,వెంటనే స్పందించి 3ఫేస్ లైన్ మరియు అస్త వ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను సరి చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ



అధికారులు డీఈ (డి ఈ) లింగయ్య,ఏడీ ( ఏడి) విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ (ఏ ఈ ) సత్యనారాయణ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రావు, లైన్ మెన్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, జీవీ వెంకటేష్, కాంట్రాక్టర్లు రవి, నరేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రతీక్ మరియు ప్రేమ్ రాజ్, రమేష్, శ్రీకాంత్, కాశీనాథ్, ప్రసాద్, మల్లయ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాంటిస్సోరి హై స్కూల్‌లో వార్షికోత్సవం

జడ్చర్ల ఫిబ్రవరి 28 వార్త నిర్భయం

జడ్చర్ల పట్టణంలోని మాంటి స్సోరి పాఠశాలలో వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే వివిధ విద్యా, వినోదాత్మక క్రీడలను కూడా ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందంగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయులు రెజి టీచర్, షీబా టీచర్‌లు ముఖ్య అతిథులను ఆహ్వానించి స్వాగతం పలికారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ముగింపు సమయంలో అతిథులు పాఠశాల నిర్వహణను మరియు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 28 వార్త నిర్భయం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా పిఎం గా ఫహీం పాషా, ముఖ్యమంత్రిగా బి సంపత్, డిప్యూటీ సీఎం గా బి జాన్, ఎమ్మెల్యేగా బి శివ చరణ్, గవర్నర్ గా చరణ్యశ్రీ, కలెక్టర్‌గా దాక్షాయని,, డీఈవోగా లాస్య, డి అశ్విని, ఎంఈఓ గా దివ్య, మున్సిపల్ చైర్పర్సన్ గా డి సింధు, ఐపీఎస్ గా డి సిద్ధార్థ, ప్రిన్సిపాల్ గా ప్రణవి, ఇన్చార్జిగా జే సింధు, మరో 30 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆక్స్ ఫర్డ్ హైస్కూల్. హెచ్ఎం పులుసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

